చేవెళ్ల కాంగ్రెస్‌లో కల్లోలం

- అధిష్టానం వద్దకు పంచాయితీ
- సీఎం రేవంత్ రెడ్డి, వేం. నరేందర్ రెడ్డిని కలిసిన భీంభరత్ వర్గం.
- ఎమ్మెల్యే కాలే ఒంటెద్దు పోకడలకు పోతున్నాడని ఫిర్యాదు.
- బస్టాండ్ ప్రారంభోత్సవాన్ని రద్దు చేసుకున్న మంత్రులు.
- చేవెళ్లకు వచ్చి వెనుదిరిగిన ప్రభుత్వ చీఫ్ విప్ మహేందర్‌రెడ్డి.
- చివరకు తానే బస్టాండ్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే కాలే యాదయ్య.

సీఎం రేవంత్‌రెడ్డిని కలిసి యాదయ్యపై ఫిర్యాదు చేస్తున్న భీంభరత్ వర్గం

చేవెళ్ల, ఫిబ్రవరి 12(ఆంధ్రప్రభ) : చేవెళ్ల నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ వర్గపోరు రోజురోజుకు పెరుగుతున్నట్లుంది. అది చిలికిచిలికి పెనుతుఫానుగా మారుతుందా అంటే... అవుననే సమాధానాలు వినిపిస్తున్నాయి. ఈ వర్గ పంచాయతీ గతంలో ఓ మారు అధిష్టానం దృష్టికి వెళ్లింది. ఎమ్మెల్యే కాలె యాదయ్య, నియోజకవర్గం పార్టీ ఇంచార్జీ భీంభరత్ ఇరువర్గాలను పిలిచి మాట్లాడి చేతులో చేయి మంత్రి శ్రీధర్ బాబు వేయించాడు కానీ చేతులు కలిసిన మనస్సులు మాత్రం కలిసినట్లు కనిపించడం లేదు. పార్టీలో సక్యతలేక చివరకు ప్రభుత్వ అధికారిక కార్యక్రమం చేవెళ్ల నియోజకవర్గ కేంద్రంలో ఇద్దరు మంత్రుల పర్యటన రద్దయ్యేంత వరకు వెళ్లింది. బుధవారం చేవెళ్లలో మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ పర్యటించి నూతనంగా నిర్మించిన బస్టాండ్‌ను ప్రారంభించాల్సి ఉండగా పంచాయతీ సీఎం రేవంత్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన సలహాదారు వేం నరేందర్ రెడ్డి వద్దకు వెళ్లడం, మంత్రులకు భీంభరత్ వర్గం ఎమ్మెల్యే కాలె యాదయ్య పై ఫిర్యాదు చేసింది. దీంతో చేవెళ్లలో మంత్రులు తమ పర్యటన రద్దుచేసుకున్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. చివరకు అన్నీ తానై ఎమ్మెల్యే కాలె యాదయ్య బస్టాండ్ ప్రారంభోత్సవం కార్యక్రమాన్ని 6 గంటలకు పూర్తిచేశారు. పూర్తి వివరాల్లోకి వెళితే... చేవెళ్ల నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీలో వర్గ పోరు ఉధృతమవుతున్నది. చేవెళ్లలో కాలె యాదయ్య, పార్టీఇంచార్జీ భీం భరత్ రెండు వర్గాలుగా కాంగ్రెస్ పార్టీ విడిపోయింది. బీఆర్ఎస్ నుంచి గెలిచిన ఎమ్మెల్యే కాలె యాదయ్య గత జూన్‌లో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. అప ట్లో యాదయ్య చేరికను వ్యతిరేకించిన చివరకు పెద్దలు నచ్చజెప్పడంతో భీం భరత్ సైలెంట్ అయ్యారు. ఇక అప్పటి నుంచి ఒకరిపై మరొకరు అధిష్టానంకు ఫిర్యాదులు చేసుకుంటున్నారు. ప్రభుత్వ కార్యక్రమాల్లో తమను భాగస్వాములు చేయకపోవడం, కనీసం సమాచారం ఇవ్వడం లేదని, ఇటీవల ప్రభుత్వం విడుదల చేసిన ఎస్సీ నిధుల్లో పక్షపాతం వహించి తన వర్గానికే నిధులిచ్చారని భీంభరత్ ఆరోపించారు. ఇందిరమ్మ కమిటీల్లో ఒకే ఇంట్లో ఇద్దరుముగ్గురుకు అవకాశం కల్పించడం బీఆర్ఎస్, బీజేపీ నేతలను కమిటీలో వేయడం, నామినెటెడ్ పోస్టుల్లో సైతం తమ వర్గంకు అన్యాయం జరుగుతుందని భీంభరత్ ఆరోపిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీలో నియోజకవర్గంలో ఎమ్మెల్యేనే సుప్రీంగా ఉంటారు. పార్టీ కోసం పనిచేసిన వారికై కొత్త, పాత తేడాలేకుండా నామినేటెడ్ పోస్టుల భర్తీ, కమిటీల్లో స్థానం జరుగుతుందని ఎమ్మెల్యే కాలె యాదయ్య పేర్కొంటున్నారు.

సీఎం రేవంత్ రెడ్డి, వేం నరేందర్‌రెడ్డిని కలిసిన భీంభరత్.

ఎమ్మెల్యే కాలె యాదయ్య ఒంటెద్దుపోకడలు పోతున్నారని ఆరోపిస్తూ భీంభరత్ పలువురు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలైనా పొల్యూషన్ బోర్డు సభ్యులు సత్యనారాయణరెడ్డి, టిపిసిసి అధికార ప్రతినిధి గౌరీ నతీష్, చేవెళ్ల సహకార సంఘం చైర్మన్ దేవర వెంకట్‌రెడ్డి తదితరులను తీసుకుని వెళ్లి సీఎం రేవంత్ రెడ్డిని ప్రభుత్వ, ప్రధాన సలహాదారు వేం నరేందర్ రెడ్డిని కలిశారు. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన అతను పాత, కొత్త కాంగ్రెస్ శ్రేణులను కలుపుకుని పోవడం లేదంటున్నారు. ప్రభుత్వ అధికారిక కార్యక్రమాలకు తనకు తన వెంటనడిచిన వారికి సమాచారం ఇవ్వడం లేదంటూ ఫిర్యాదు చేశారు. చేవెళ్ల ఆర్టీసీ బస్టాండ్ హెచ్ఎండీఏ నిధులు రూ.6కోట్లతో నిర్మించారు. ఈ నిధులు తీసుకురావడంలో మాజీ ఎంపీ, చేవెళ్ల పార్లమెంట్ ఇంచార్జీ రంజిత్ రెడ్డి ఎంతో కృషిచేశారు. బుధవారం ఆర్టీసీ బస్టాండ్‌ను ప్రారంభోత్సవంకు మంత్రులు పొన్నం ప్రభాకర్, జిల్లా ఇంచార్జీ మంత్రి శ్రీధర్ బాబు, స్పీకర్ ప్రసాద్ కుమార్‌లను అతిథులుగా ఆహ్వానించడం జరిగింది. కానీ ఈ కార్యక్రమంకు తనకు, రంజిత్ రెడ్డికి గాని సమాచారం లేదని అధిష్టానం వద్ద వాపోయినట్లు తెలిసింది. పార్టీలో జరుగుతున్న విషయాన్ని మంత్రుల దృష్టికి తీసుకువెళ్లారని సమాచారం. కాగా చివరి నిమిషంలో మంత్రులు బస్టాండ్ ప్రారంభోత్సవంకు హాజరుకాలేదు. చేవెళ్లకు ప్రభుత్వ చీఫ్ విప్ మహేందర్‌రెడ్డి 3 గంటలకు వచ్చారు. మంత్రులు రావడం లేదని తెలిసి ఆయన చేవెళ్ల నుంచి తిరిగి నగరంకు వెళ్లిపోయారు.

భీంభరత్ ఫిర్యాదు చేసినందుకు మంత్రులు చేవెళ్లకు రాలేదా...? లేదా మంత్రి వర్గ సమావేశంలో అలస్యమైనందుకు రాలేదా... అనేది తెలియదు. ఏది ఏమైనా చేవెళ్ల కాంగ్రెస్‌లో రెండు వర్గాల మధ్య నాయకులు, పార్టీ కార్యకర్తలు, అధికారులు నలిగిపోతున్నారడంలో ఎలాంటి సందేహం లేదు.

రంగరాజన్‌పై దాడి దురదృష్టకరం

రంగరాజన్‌తో మాజీ సర్పంచ్ మల్లేష్, మాజీ కో- ఆప్షన్ సభ్యుడు మక్బుల్

మొయినాబాద్, ఫిబ్రవరి 12(ఆంధ్రప్రభ) : చిలుకూరు బాలాజీ ఆలయ ప్రధాన అర్చకులు రంగరాజన్ పై దాడి దురదృష్టకరమని చిల్కూర్ మాజీ సర్పంచ్ మల్లేష్, మాజీ కో- ఆప్షన్ సభ్యులు మక్బుల్ పేర్కొన్నారు. మొయినాబాద్ మండలం చిలుకూరు బాలాజీ ఆలయ ప్రధాన అర్చకులు రంగరాజన్‌ను వారు పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లడుతూ... ఆలయాలను పరిరక్షించి భక్తులకు ప్రతినిత్యం సేవలందిస్తూ నిత్యం దేవుని సేవలో ఉంటున్న వారిపై అగంతకులు ఇలాంటి దాడులు చేయడం బాధాకరమన్నారు. ఈ కార్యక్రమంలో చిలుకూరు బాలాజీ ఆలయ ప్రధాన అర్చకులు రంగరాజన్ శిష్యుడు పవన్ తదితరులు ఉన్నారు.

PUBLIC NOTICE / SUMMONS

In the Court Of Hon'ble 10th Additional Civil Judge @ Navrangpura, Ahmedabad. (R)

ADV. M. M.SHAH

Regular Summary Suit No.300/2021

Plaintiff: **M/s Aculife Healthcare Pvt. Ltd.**
A Company Incorporated under the Provision of the Companies Act, 2013
Having It's Registered Office At
Commerce House - V, Besides Vodafone House, Prahladnagar Corporate Road, Ahmedabad-380051
Having It's Manufacturing Plant At
Village : Sachana, Taluka : Viramgam, Dist - Ahmedabad
Through It's Authorised Signatory
Shri Chinmay Rajesh Vasa

V/s

Defendent : Venkata Sai Pharma
Address-: D. No. 4-10-80/17, Plot No. 16, Block No. 43, Auto Nagar, Hayath Nagar, Rangareddy-500070, Telangana

Suit Valued : 6,33,702/-

Whereas you Defendent is hereby informed that Notice issued by the Hon'ble Court has been returned unserved. The Plaintiff's application of publising the public Summons/Notice with **Exh. 9** has been granted by the Hon'ble Court.

Whereas the plaintiff above named has instituted suit against you under order XXXVII of the Code of Civil Procedure, 1908 for **Rs. 6,33,702/- (Rupees Six Lakhs Thirty Three Thousand Seven Hudnred Two Rupees Only)** with interest a copy of the plaint whereof is herewith supplied (Or as the case may be). You are hereby summoned to cause and appearance to be entered for you **within ten days** from the expiration of such ten days to obtain a decree for any sum not exceeding the sum of **Rs. 6,33,702/- (Rupees Six Lakhs Thirty Three Thousand Seven Hudnred Two Rupees Only)** such amount as the Court may award for cost together with such interest if any as the Court may award.

You the defendant is hereby Summoned to appear in 10th Additional Civil Court @ Navrangpura, Ahmedabad. (Rural), "B" Block Room No. 118 in person or by pleader.

If you cause an appearance to be entered for you the plaintiff will there after serve upon you & Summons for Judgment at the hearing of which you will be entitled to ask the court for leave to defend suit.

Leave to defend may be obtained if you satisfy the Court by affidavit or otherwise that there is a defense to that suit on merits or that it is reasonable that you should be allowed to defend suit.

Hence, take notice that, in default of your appearance before mentioned herein above the suit be heard and determined in your absence.

Given under my hand and seal of the court this 21st day of, January 2025.

By Order

Prepared by	Check by	I/C. Registrar
(M. A. SHAIKH)	(P. G. PARMAR)	Prin. Sr. Civil Court @ Navrangpura,
Assistant	Sup.	Ahmedabad (R)

అర్హులైన రైతులకు నష్టపరిహారం చెల్లించాలి

ఇందిరా పార్క్ వద్ద ధర్నా చేస్తున్న రైతులు

షాబాద్, ఫిబ్రవరి 12(ఆంధ్రప్రభ) : అర్హులైన రైతులను గుర్తించి నష్టపోయిన రైతులకు వెంటనే నష్టపరిహారం చెల్లించాలని భూ నిర్వాసితుల సంఘం మండల అధ్యక్షుడు నీరటి ఆంజనేయులు అన్నారు. బుధవారం నగరంలోని ఇందిరాపార్కు ధర్నా చౌక్ వద్ద చందన్‌వెల్లి, హైతాబాద్, సీతారాంపూర్ పాటు తెలంగాణ లోని వివిధ గ్రామాల నుండి నష్టపోయిన రైతులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం హాయంలో రైతుల నుండి బలవంతంగా భూములు లాక్కొని, అర్హులైన రైతులకు నష్టపరిహారం ఇవ్వలేదన్నారు. బీఆర్ఎస్ హాయంలో రైతులకు న్యాయం జరగలేదని, ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోని వచ్చిన వెంటనే భూనిర్వాసితులకు న్యాయం చేస్తా మని హామి ఇచ్చి 14 నెల లు గడుస్తున్నా ఇప్పటి వరకు న్యాయం జరగలేదని వాపోయారు. 2013 భూసేకరణ చట్టం ప్రకారం భూనిర్వాసితులకు నష్టపరిహారం చెల్లించాలని, లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న భూనిర్వాసితులం దరం కలిసి సెక్రెటరియే ట్, అసెంబ్లీని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సోషలిస్టు పార్టీ రాష్ట్ర అధ్యకురాలు సుభద్రరెడ్డి. సంఘం ఉపాధ్యక్షులు రెడయ్య, నర్సింహులు, వివిధ జిల్లాల రైతులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధి గాడిలోన కలిసినట్టేనా..

కోటపల్లి, ఫిబ్రవరి 12 (ఆంధ్రప్రభ) : గత రెండురోజుల ముందు కోటపల్లి మండల పరిధిలోని వికారాబాద్ నియోజకవర్గానికి చెందిన పలు గ్రామ పంచాయతీలలో ఎన్ఆర్ఈజీఎస్ నిధుల కింద విడుదలైన డబ్బుల ద్వారా ఆయా గ్రామ పంచాయతీలలో సీసీ రోడ్డులను వేసి ప్రతీ కాలనీ లలో అభివృద్ధి అంటే ఏంటో చూపిస్తున్నారు. కానీ అదే కోటపల్లి మండలానికి చెందిన తాండూర్ నియజకవర్గానికి చెందిన ఆరు గ్రామ పంచాయతి లలో సీసీ రోడ్డులను ప్రారంభించకపోగా వర్గ పోరు వల్ల పనులు ప్రారంభం కాక అభివృద్ధికి నోచుకోవడం లేదు. నాయకులు, కార్యకర్తల సమైఖ్యత లోపం వల్ల వికారాబాద్ నియోజకవర్గ పంచాయతీలలో పనులు ప్రారంభమై ఆయా గ్రామాల్లో కాలనీలన్నీ అందచందంగా ఉంటే తాండూర్ నియోజకవర్గానికి చెందిన ఆరు గ్రామ పంచాయతీలలో పనుల ప్రారంభం కాకపోవడానికి కారణం ఏంటో అంటూ ఇప్పటికైనా వచ్చిన ఎన్ఆర్ఈజీఎస్ నిధులను సద్వినియోగం చేసుకుంటారో, రిటర్న్ (కోలాప్స్) చేస్తారో అని ఆరు గ్రామ పంచాయతీలకు చెందిన గ్రామ ప్రజలు పలు చోట్లా ముచ్చటించుకుంటున్నారు.

శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్

నమోదిత కార్యాలయం : 501, సల్‌కాన్ అరుం, జసోలా జిల్లా సెంటర్, కొత్తఢిల్లీ - 110025

సిఐఎన్ : యు65900డిఎల్2020పిఎల్‌సి366027

వేలం ప్రకటన

శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ యొక్క దిగువ తెల్పిన రుణగ్రహీతలకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంక్ వారి నుండి వారిచే పొందిన బంగారంపై రుణం/లు బ్యాంకు వారిచే జారీచేయబడిన వ్యక్తిగత నోటీసులతో సహా వివిధ డిమాండ్లు మరియు నోటీసులు ఇచ్చినప్పటికి వారిచే నడ్డబాటు చేయబడలేదు రుణగ్రహీతలందరికి ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంకు వారితో సెక్యూరిటీగా ఉంచిన బంగారు ఆభరణాలు వేలం చేయుటకు నిర్ణయించబడినది మరియు రుణాలు పొందిన శాఖ ఆవరణలలో తదనుగుణంగా 27 ఫిబ్రవరి, 2025న మ॥03.00గం॥లకు వేలం తేదీగా నిర్ణయించబడినది. రుణగ్రహీతలతో సహా అందరు ఖాతాదారులు మరియు యావన్మంది ప్రజలు వేలం యొక్క నియమనిబంధనల ప్రకారం ఈ వేలంలో పాల్గొనగలరు.

క్ర. సం.	శాఖ	ఖాతా నెం.	ఖాతాదారుని పేరు	తండ్రి/ భర్త లేదా భార్య పేరు	చిరునామా	ఖాతా తెరచిన తేది	చెల్లింపవలసిన మొత్తం
1.	జూబ్లీహిల్స్	103942513312	గనేజు వి.వారి	తండ్రి గనే	5-83, వెంకటేశ్వరకాలనీ, రాంపల్లి, కీసర మండలం, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి, తెలంగాణ 501301	11-10-2024	1,85,645.35

వేలం తేది : 27 ఫిబ్రవరి 2025న మ॥03.00గం॥లకు

ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా వేలం నుండి ఏదేని ఖాతాను తొలగించుట లేదా రద్దు చేయుటకు బ్యాంకు వారు హక్కు కలిగి ఉన్నారు.

సం/- అధీకృత అధికారి, శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్